# AIIMS Bibinagar organises blood camp on National Safety Week

వార్త

## 52వ జాతీయ భద్రతా వారోత్సవాలు

బీబీనగర్, మార్చి 7 ప్రభాతవార్త



52వ జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా మంగళవారం హెచ్ఐటిఇఎస్-ఎన్సిసి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, హైద్రాబాద్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ సహకారంతో, బీబీనగర్‌లోని ఎయిమ్స్‌లో కన్‌స్ట్రక్షన్ సైట్ ఆఫీస్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎయిమ్స్ ఇడి డా॥వికాస్ బాటియా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్త దాతలకు సర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ డా॥ నీరజ్ అగర్వాల్, హెచ్ఐటిఇఎస్-ఎన్సిసి సిబ్బందికి చెందిన 48 మంది దాతలు రోగి ప్రాణాలను కాపాడేందుకు తమ విలువైన రక్తాన్ని దానం చేశారు.

Date: 08/03/2023, Edition: Nallagonda(Nallagonda dist), Page: 13
Source : https://epaper.vaartha.com/

# ఎయిమ్స్ హాస్పిటల్ లో రక్తదాన శిబిరం



**హైదరాబాద్ మార్చి 7 (తెలంగాణ చేతనం)**

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా. ఈ సందర్భంగా 52వ నేషనల్ సేఫ్టీ వీక్ సందర్భంగా హెచ్ ఐ టి ఈ ఎస్ –ఎన్సీసీ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ సంయుక్తంగా ఎయిమ్స్ హాస్పిటల్ లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ముందుగా ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా ప్రారంభించి, రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని, ముఖ్యంగా యువత  రక్తదాన శిబిరంలో పాల్గొనాలని సూచించారు. మెడికల్ సూపర్ ఇండెంట్ డాక్టర్ నీరజ్ అగర్వాల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం కార్యక్రమం జరగగా, 48 మంది డోనర్స్ కు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

---

*Source:* **Telangana chetanam** *Dated*: **08-03-2023**

# ఎయిమ్స్‌లో రక్తదానం



**రక్తదానం చేసిన హెచ్ఐటీఈఎస్-ఎన్‌సీసీ సిబ్బందికి ధ్రువపత్రం అందిస్తున్న బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా**

**బీబీనగర్, న్యూస్‌టుడే:** రక్తదానం ప్రాణదానంతో సమానమని బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా అన్నారు. 52వ జాతీయ భద్రతా వారోత్సవాలను సందర్భంగా బీబీనగర్ ఎయిమ్స్‌లో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. హెచ్ఐటీఈఎస్-ఎన్‌సీసీ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వికాస్ భాటియా ప్రారంభించారు. శిబిరంలో హెచ్ఐటీఈఎస్-ఎన్‌సీసీ సిబ్బంది 48 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన దాతలకు వికాస్ భాటియా ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ, ఫ్యామిలీ మెడిసిన్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి భవన నిర్మాణ కార్మికులు, సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నీరజ్ అగర్వాల్, కమ్యూనిటీ, ఫ్యామిలీ మెడిసిన్ డాక్టర్ రష్మికుందాప్, భూషణ్‌కాంబ్లే, ఫార్మసిస్ట్ శాలిని, ఎంఎస్‌డబ్ల్యూ సాయి, చంద్రశేఖర్, నర్సింగ్, ఎన్‌సీసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

*Source:* **Vaarta** *Dated*: **08-03-2023**